క్లుప్తంగా

ఆటపాటలతో విద్యను బోధించాలి



లింగంపేట(ఎల్లారెడ్డి) : అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యనందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హారతి సూచించారు. మంగళవారం ఆమె లింగంపేట మండలం ఎల్లారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ్ పఖ్వాడా కార్యక్రమంలో బాగంగా ఆమె మాట్లాడారు. గర్భవతులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రేణుక, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సంతోష్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తీరిన లోవోల్టేజీ సమస్య



లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ పరిసర ప్రాంతాల్లో లోవోల్టేజీ సమస్య ఏర్పడడంతో పలుమార్లు ఆయా కాలనీ వాసులు ట్రాన్స్‌కో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆదేశాలతో 63 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ మంగళవారం ఏర్పాటు చేశారు. డీఈ గణేశ్, ఏడీఈ తిరుపతి రెడ్డి, ఏఈ పాయినాథ్, లైన్‌మెన్ రాజాగౌడ్, యాదిరెడ్డి, నాయకులు తదితరులున్నారు.

మొక్కలకు ప్రతిరోజూ నీరు అందించాలి



రాజంపేట : నర్సరీల్లో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఎంపీడీవో రాజేశం అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దాయిపల్లిలో నర్సరీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీల్లో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఫీల్డ్ అసిస్టెంట్ రాజనర్సును ఆదేశించారు. టీఏ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి సోని పాల్గొన్నారు.

ఎర్రాపహాడ్‌లో 'రైతునేస్తం'



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని ఎర్రాపహాడ్‌లోని రైతు వేదికలో కార్యాలయంలో మంగళవారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమాన్ని వీడియోకాన్ఫరెన్స్ ద్వారా చూశారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ రత్న, వ్యవసాయాధికారి శ్రీకాంత్, ఏఈవో రాకేశ్, రైతులు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్‌లో..



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : రైతులు రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని వ్యవసాయంలో మెళకువలు తెలుసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రైతు వేదికలో రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం ఎలా చేయాలనే విషయాన్ని, పంట పొలాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ వీరాస్వామి,మండల వ్యవసాయ అధికారి నరేంద్ర,ఏఈవో శ్రావణ్, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నందివాడ గ్రామస్తులు



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని నందివాడ గ్రామానికి చెందిన గ్రామపెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌ను కలిశారు. మర్యాదపూర్వకంగా కలసి సన్మానం చేశారు. గణేశ్, సాయాగౌడ్ కలసిన వారిలో ఉన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

బాన్సువాడ రూరల్ : ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని విద్యారంగ సమస్యలను తెలంగాణలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం వెంటనే తీర్చాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రాఘవరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం బాన్సువాడలో సమావేశంలో ఆయన మాట్లాడారు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి

- జిల్లావ్యాప్తంగా పాఠశాలల్లో పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు
- పరీక్ష సామగ్రి అందజేత



నాగిరెడ్డిపేటలో మాట్లాడుతున్న ఎంఈవో వెంకటేశం



రాజంపేటలో ఉపాధ్యాయ బృందంతో పదోతరగతి విద్యార్థులు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : పదో తరగతి విద్యార్థులు పరీక్షలను కష్టంతో కాకుండా ఇష్టపడి రాయాలని నాగిరెడ్డిపేట ఇన్‌చార్జి ఎంఈవో ఏ వెంకటేశం సూచించారు. నాగిరెడ్డిపేట మండలంలోని బొల్లారం హైస్కూల్‌లో మంగళవారం ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రిళ్లు ఎక్కువ సమయం చదివి ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దన్నారు. దీంతో పాటు ఏమాత్రం ఆందోళన చెందవద్దన్నారు. చేతిరాత చక్కగా ఉంటే పరీక్షల్లో మంచిమార్కులు సాధించవచ్చన్నారు. పాఠశాల హెచ్‌ఎం భాస్కర్ రెడ్డితో పాటు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

దోమకొండ : విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జెడ్పీటీసీ సభ్యులు తీగల తిర్మల్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, పలుగుగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు నిర్వహించిన వీడ్కోలు పార్టీకి హాజరై ఆయన మాట్లాడారు. ఈనెల 18వ తేదీ నుంచి జరుగనున్న పదో తరగతి పరీక్షల్లో దోమకొండ మండలం వందశాతం ఉత్తీర్ణతతో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, ప్రసాద్, రాజేందర్, ఉష, తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట : విద్యార్థులు బాగా చదవి జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆర్గొండ పాఠశాల హెచ్‌ఎం పూర్ణ చంద్రరావ్ అన్నారు. మంగళవారం పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు బాగా చదవాలన్నారు. పీఈటీ భాస్కర్ రెడ్డి, జగన్నాథ శర్మ, బాల్ రెడ్డి, వెంకట్, వెంకటేష్, బల్ల శ్రీనివాస్, సరస్వతి,జ్యోతి తదితరులున్నారు.



దోమకొండలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ తిర్మల్‌రెడ్డి



రామారెడ్డిలో..



లింగంపేటలోని కస్తూర్బాలో..



బీబీపేట బాలికల పాఠశాలలో..



సదాశివనగర్‌లో..

ప్రభుత్వ పాఠశాలల్లో వసతులపై ఆరా

దోమకొండ : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వసతులపై మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఆరా తీశారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు పూర్తిగా చెడిపోగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. అదేవిధంగా శివరాంమందిర్ పాఠశాల, పలుగుగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, హరిజన వాడ పాఠశాలల్లో తాగునీరు, మధ్యాహ్న భోజనం, మరుగుదొడ్లు పరిశీలించి సమస్యలపై తెలుసుకున్నారు. వివరాలను ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి షబ్బీర్‌అలీకి వివరిస్తామన్నారు. జెడ్పీటీసీ సభ్యులు తీగల తిర్మల్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, పట్టణ అధ్యక్షుడు సీతారం మధు, నాయకులు గోపాల్‌రెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.



ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పాడైన మరుగుదొడ్లను చూపుతున్న ఉపాధ్యాయులు

సమాచారం..

నేడు సర్వసభ్య సమావేశం

నస్రుల్లాబాద్ (బాన్సువాడ) : మండల కేంద్రంలో ఉన్న సమీకృత భవనంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నీలావతి ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ పాల్త్య విఠల్ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తప్పక హాజరు ఇవ్వాలని ఆమె తెలిపారు.


ఆధ్యాత్మికం

కనుల పండువగా వేణుగోపాలస్వామి కల్యాణం




నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలకేంద్రం గోపాల్‌పేటలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. వేద పండితులు దిగంబరశర్మ ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. మెదక్ జిల్లా తొగిట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతీ స్వామిజీ కల్యాణానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అన్నదానం చేశారు.

శ్రీకల్కి ఆలయంలో అన్నదానం



కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి శ్రీకల్కి భగవాన్ ఆలయంలో మంగళవారం అమ్మభగవాన్ పాదుక విశేష పూజలు, అభిషేకం, అన్నదానం నిర్వహించారు. భిక్కనూర్‌కు చెందిన గంజి లక్ష్మీపతి, భారతి దంపతులు అన్నదానం చేయగా దాదాపు 200 మంది పాల్గొన్నారు. ప్రతి మంగళవారం మధ్యాహ్నం అన్నదానం నిర్వహిస్తున్నందున భక్తులు హాజరుకావాలని ప్రతినిధి బాలు పేర్కొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం..



మాచారెడ్డి : మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీ నృసింహస్వామి ఆలయాభివృద్ధి కోసం కామారెడ్డికి చెందిన ఒంటరి సుభాష్ రెడ్డి రూ. 25,116లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ కమలాకర్ రెడ్డి దాతకు స్వామి వారి పటాన్ని అందజేశారు.

మహిళా ఉద్యోగులకు సన్మానం



బాన్సువాడ : అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం టీఎన్‌జీవో సంఘం ఆధ్వర్యంలో మహిళ ఉద్యోగులకు ఘనంగా సన్మానించారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మహిళ ఉద్యోగులకు క్రీడాపోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం డివిజన్ అధ్యక్షులు జగన్, సాయిరెడ్డి, సాయిబాబు, మోహన్, దుర్గబాయి తదితరులు ఉన్నారు.

రక్తదాతలకు ప్రశంసాపత్రాలు



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదానం చేసిన పలువురు ఉపాధ్యాయులకు మంగళవారం నాగిరెడ్డిపేట ఎంపీపీ రాజ్‌దాస్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలను, మెమొంటోలను అందజేశారు. పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి వాసుదేవరావు, ఉపాధ్యాయులు ప్రసాద్, సుకుమార్, కవిత, ప్రకాశ తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యం ముఖ్యం



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : జీవితంలో మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమైనదని ఐఎస్‌ఆర్‌డీ స్వచ్ఛంద సంస్థ సమన్వయకర్త రాజేందర్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని కల్వరాల్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సమాఖ్య సమావేశంలో మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మానవ అక్రమ రవాణ, సామాజిక మాధ్యమాల వల్ల ఎదురవుతున్న సమస్య లు, మాదక ద్రవ్యాల వినియోగంలో యువత, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు చేయడంపై అవగాహన కల్పించారు. గ్రామ సంఘం కార్య దర్శి రచన, సీసీ కృష్ణాంజలి, సంస్థ ప్రతినిధు లు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య తీరుస్తాం



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : నీటి సమస్యలను తీర్చేందుకు ప్రతి క్షణం కృషి చేస్తుమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలో నీటి ఎద్దడిని గమనించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం లచ్చిరాం తండా, శితారం తండా, పోచారం తండాలలో నూతన బోరు బావిలను వేయించారు. లచ్చారాం తండాకు రూ. లక్ష 30 వేలు, శితారం తండాకు రూ. లక్ష 30 వేలు, పోచారం తండా రూ. లక్ష 50 వేలు మంజూరైనట్లు మండల అధ్యక్షుడు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్, పండరి, బస్వరాజ్, అంజాగౌడ్, సాయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

గృహజ్యోతి బిల్లుల అందజేత

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేద్రంతోపాటు వివిధ గ్రామాలలో మంగళవారం గృహజ్యోతికి సంబంధించి జీరో బిల్లులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూషణం, మోహన్‌రెడ్డి, రాజీవ్‌కుమార్, రాజేందర్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్‌లో..

నిజాంసాగర్(జుక్కల్) : మండలంలోని మంగ్లూర్ గ్రామంలో గృహజ్యోతి జీరో బిల్లులను మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఇళ్లు, ఇళ్లు తిరుగుతూ గృహజ్యోతి జీరో బిల్లులను వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు చాకలి. సాయిలు, దత్తు, నర్సింలు, జీఎల్‌ఎమ్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఉచిత ఆరోగ్య శిబిరం

బీబీపేట : మండల కేంద్రంలోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఆక్యుపంక్చర్, న్యాచురోపతి ఆరోగ్య పరంగా ప్రజలకు మధుమేహం, బీపీ, వెన్నునొప్పి, తలనొప్పి, కీళ్లనొప్పులు, మోకాళ్ల నొప్పులు, ఆర్థరైటీస్, అస్తమా, యురోజెనిటల్ తదితర పరీక్షలు నిర్వహించారు. మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



గాంధారి(ఎల్లారెడ్డి) : విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి చదివిన పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు అన్నారు. మంగళవారం నిర్వహించిన గండివేట్ జెడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సేవుల, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

ఎల్లారెడ్డి : మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు మంగళవారం మైనార్టీ ఎంప్లాయిస్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మైనార్టీ ఎంప్లాయిస్ సంఘం నాయకులు ముఖీద్, గులాం షాకీర్, సలీం, కరీం తదితరులు పాల్గొన్నారు.

బోరుబావి తవ్వకం

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : మండలంలోని సాతోలి గ్రామంలో నీటిఎద్దడి నివారణకు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు బోరుబావిని తవ్వించినట్లు గ్రామస్తులు మంగళవారం తెలిపారు. గ్రామంలో బోరుబావిని తవ్వించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆధ్యాత్మిక జీవనంలోనే ఆనందం

బాన్సువాడ రూరల్ : ఆధ్యాత్మిక జీవితంలోనే ఆరోగ్యం, ఆనందం ఉందని బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దేశాయిపేట్ గ్రామంలో వారంరోజులుగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన సప్తాహ ముగింపు కార్యక్రమానికి సతీసమేతంగా హాజరయ్యారు.

కాంగ్రెస్‌లో భారీ చేరికలు



కండువా కప్పుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు



బీర్కూర్‌లో ఏనుగు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలో తాండూర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంజీవులు, రాఘవపల్లికి చెందిన విఠల్‌గౌడ్, తాండూర్ సొసైటీ డైరెక్టర్లు వేముల సంగయ్య, రాజు, స్వరూప ఇతరులు మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు మండలంలోని ధర్మారెడ్డిలో వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, నాయకులు రాంచందర్‌రెడ్డి, సర్వతరావు, భీంరెడ్డి, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో..

బాన్సువాడ : బీర్కూర్ మండల కేంద్రంతో పాటు కిష్టాపూర్, చించోలి గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అమలు చేస్తున్న గ్యారంటీ పథకాలకు ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపి స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందనే నమ్మకం ఉందని అన్నారు. మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు మేకల సురేష్, అరిగే ధర్మతేజ్, అనీల్‌తో పాటు 150 మున్నూరుకాపు కులస్తులు, గంగపుత్ర సంఘం కులస్తులు, మైనార్టీలు సుమారు 120 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యామరాములు, బోయిని శంకర్, స్వరూప, ప్రతాప్‌సింగ్, మోహరిల్ శ్రీనివాస్‌రావు తదితరులున్నారు.

కాలనీల్లో పర్యటన

బాన్సువాడ టీచర్స్ కాలనీలో మంగళవారం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి పర్యాటించారు. కాలనీలో తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది లక్ష్మీనారాయణమూర్తి, రయీస్, సూర్యకాంత్‌రావులను కలిసి సన్మానించారు. ఆయన వెంట కౌన్సిలర్లు బాడి శ్రీనివాస్, రమాదేవి, నాయకులు పాత బాలకృష్ణ, మోహరిల్ శ్రీనివాస్‌రావు తదితరులున్నారు.

అమిత్‌షా సభకు బీజేపీ నాయకులు



నిజాంసాగర్ నుంచి అమిత్‌షా సభకు తరలివెళ్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు



సదాశివనగర్ నుంచి..



భిక్కనూరు నుంచి..



కామారెడ్డి పట్టణం నుంచి..

నిజాంసాగర్/సదాశివనగర్/కామారెడ్డి టౌన్/భిక్కనూరు : హైదరాబాద్ లాల్ బహ దూర్ స్టేడియంలో మంగళవారం ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సమ్మేళనానికి మహమ్మద్ నగర్ నుంచి మంగళవారం బీజేపీ నాయకులు తరలివెళ్లారు. సదాశివనగర్ నుంచి సోషల్ మీడియా వారియర్స్, బూత్ ఏజెంట్లు, పదాధికారులకు తరలివెళ్లారు. బీజేపీ మండలాధ్యక్షుడు రాంరెడ్డి, జిల్లా కార్యదర్శి మహిపాల్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు. కామారెడ్డి పట్టణంలోని బీజేపీ సోషల్ మీడియా బాధ్యులు తరలివెళ్లారు. సిద్ధు తదితరులున్నారు. భిక్కనూర్ మండల్ చెందిన నేతలు తరలివెళ్లారు. భిక్కనూరు మండలం బీజేపీ అధ్యక్షుడు ఉప్పరి రమేశ్, ఉపాధ్యక్షుడు నర్సింలు, నాయకులు బసంత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, తిరుమలేష్ జైపాల్‌రెడ్డి, భాస్కర్ తదితరులున్నారు.

మహిళా సదస్సుకు తరలిన మహిళలు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఏర్పాటుచేసిన సదస్సులో పాల్గొనేందుకు నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్‌పేట, జలాల్‌పూర్ గ్రామాలకు చెందిన మహిళాసంఘాల సభ్యులు మంగళవారం తరలివెళ్లారు. బస్సులను మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ రాజ్‌దాస్ ప్రారంభించారు. నాగిరెడ్డిపేట మండలం నుంచి సుమారు 100మంది మహిళలు వెళ్లినట్లు ఏపీఎం జగదీశ్ తెలిపారు.

రాజంపేట : సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి తలపెట్టిన మహిళ శక్తి కార్యక్రమానికి ఐకేపీ ఆధ్వర్యంలో మహిళలు భారీ ఎత్తున్న తరలివెళ్ళారు. మండల ఎంపీడీవో రాజేశం జెండా ఊపి బస్సును ప్రారంభించారు.

బీబీపేట : సికింద్రాబాద్‌లో చేపట్టిన మహిళా శక్తి సదస్సుకు బీబీపేట మహిళా సంఘం సభ్యులు బయలుదేరి వెళ్లారు. ఏపీఎం బాలపోచయ్య, సీసీలు స్వయం సహాయక బృందం సభ్యులు పాల్గొన్నారు.

నిజాంసాగర్(జుక్కల్) : సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా సదస్సుకు మంగళవారం ఐకేపీ మహిళలు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. మహమ్మద్‌నగర్, నిజాంసాగర్ మండలాల్లోని ఆయా గ్రామాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళల కోసం ఐకేపీ వారు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. దాంతో మహిళలు ఆర్టీసీ బస్సుల్లో హైదరాబాద్ మహిళా సదస్సుకు తరలివెళ్లారు.



హైదరాబాద్‌కు వెళ్తున్న మహిళా సంఘాల సభ్యులు

భిక్కనూరు : సికింద్రాబాద్‌లో మంగళవారం నిర్వహించిన మహిళా సదస్సుకు భిక్కనూరు మండలం నుంచి అన్ని గ్రామాలకు చెందిన మహిళా ప్రతినిధులు తరలివెళ్లారు. ఎంపీవో ప్రవీణ్ కుమార్, నేతలు ఇంద్రకరణ్ రెడ్డి, భీమ్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి సుదర్శన్ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ నుంచి..

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : సికింద్రాబాద్‌లో మంగళవారం నిర్వహించే మహిళ సదస్సుకు మండల సమాఖ్య ప్రతినిధులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి , ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఆస రాజు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

పన్నులు వసూలు చేయాలి

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని ఆయా గ్రామాల్లో వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఎంపీవో రాము అన్నారు. మంగళవారం బొమ్మన్‌దేవ్‌పల్లిలో ఇంటి పన్ను వసూలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట జీపీ కార్యదర్శి ముఖీద్ ఉన్నారు.



ఇంటి పన్ను వసూలు చేస్తున్న ఎంపీవో రాము